


# దేవునికి ఇష్టము లేదు

**సకల యుగములలో రాజైయున్న యేసయ్య నామమునకు స్తోత్రము కలుగును గాక!**

**మూల వాక్యము:** 2 Chronicles(రెండవ దినవృత్తాంతములు) 21:20 - అతడు ఏలనారంభించినప్పుడు ముప్పది రెండేండ్లవాడు; **యెరూషలేములో ఎనిమిది సంవత్సరములు ఏలి యెవరికిని ఇష్టము లేనివాడై అతడు చనిపోయెను;** రాజుల సమాధులలో గాక దావీదు పురమందు వేరుచోట జనులు అతని పాతిపెట్టిరి.
**యెహోరాము** 32 ఏండ్లకే రాజయ్యాడు. అన్నదమ్ముల నందరిని చంపి మరీ రాజయ్యాడు. దేవుని ప్రజలకు విగ్రహారాధన, వ్యభిచారం నేర్పించాడు. దేవుని ఉగ్రతకు గురయ్యాడు. అతడు చనిపోయినప్పుడు ఎవరికీ ఇష్టము లేని వాడుగా మరణించాడు. ఎంత దౌర్భాగ్యం.
**పరిశుద్ధ గ్రంధంలో దేవునికి ఇష్టంలేని కొన్ని అంశాలు ధ్యానం చేద్దాం!**

1. **బుద్ధిహీనులు దేవునికి ఇష్టము లేదు :** Ecclesiastes(ప్రసంగి) 5:4 - నీవు దేవునికి మ్రొక్కుబడి చేసికొనినయెడల దానిని చెల్లించుటకు ఆలస్యము చేయకుము; **బుద్ధిహీనులయందు ఆయన కిష్టము లేదు.**

**బిడ్డలు పుట్టకపోతే దేవునికి తల్లిదండ్రులు మ్రొక్కుబడి చేస్తారు. మాకు బిడ్డలు పుడితే నీ సేవకు ప్రతిష్ట చేస్తామని, బిడ్డలు పుట్టిన తర్వాత ఏరు దాటినాము కదా అని తెప్ప తగలేస్తారు. అలాగున మ్రొక్కుబడి చేసి చెల్లించని వారు దేవునికి ఇష్టము లేదు.**

2. **జంతువుల రక్తము దేవునికి ఇష్టము లేదు :** Isaiah(యెషయా గ్రంథము)1:11 - యెహోవా సెలవిచ్చిన మాట ఇదే విస్తారమైన మీ బలులు నాకేల? దహనబలులగు పొట్టేళ్లను బాగుగా మేపిన దూడల క్రొవ్వును నాకు వెక్కసమాయెను **కోడెల రక్తమందైనను గొఱ్ఱెపిల్లల రక్తమందైనను మేక పోతుల రక్తమందైనను నాకిష్టములేదు.**
3. **పశువుల బలులు దేవునికి ఇష్టము లేదు :** Hosea(హోషేయా) 8:13 - **నా కర్పింపబడిన పశువులను వధించి వాటిని భుజించుదురు; అట్టి బలులయందు యెహోవాకు ఇష్టము లేదు,** త్వరలో ఆయన వారి దోషమును జ్ఞాపకమునకు తెచ్చుకొని వారి పాపములనుబట్టి వారిని శిక్షించును; వారు మరల ఐగుప్తునకు వెళ్లవలసి వచ్చెను.




4. ద్రాక్షారసము ,పానార్పనము అర్పింపనివారు దేవునికి ఇష్టము లేదు : Hosea(హోషేయా)9:4 - యెహోవాకు ద్రాక్షారస పానార్పణమును వారర్పింపరు వారర్పించు బలులయందు ఆయన కిష్టములేదు, వారు ఆహారముగా పుచ్చుకొనునది ప్రలాపము చేయువారి ఆహారమువలెనగును, దాని భుజించు వారందరు అపవిత్రులగుదురు; తమ ఆహారము తమకే సరిపడును గాని అది యెహోవా మందిరములోనికి రాదు.

5. నిరర్థకముగా బలిపీఠము మీద అగ్ని రాజబెట్టు వారలయందు దేవునికి ఇష్టము లేదు:

Malachi(మలాకీ)1:10 - మీలో ఒకడు నా బలిపీఠము మీద నిరర్థకముగా అగ్ని రాజబెట్టకుండునట్లు నా మందిరపు వాకిండ్లను మూయువాడొకడు మీలో ఉండినయెడల మేలు; **మీయందు నాకిష్టములేదు, మీచేత నేను నైవేద్యమును అంగీకరింపనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

రక్తం చిందించనిదే పాపక్షమాపణ లేదు. రక్తం అనగా ప్రాణం. మన పాపం, మన ప్రాణం రక్షించబడాలంటే మరో జీవి రక్తం కార్చాలి. మరో ప్రాణం బదులు ఇవ్వాలి అనే సత్యం అర్థం కావడానికే యెహోవా దేవుడు బలుల అర్పణల క్రమం నేర్పించారు. అది రాబోయే రోజుల్లో యేసు క్రీస్తు రక్తం ద్వారా సర్వ మానవాళి పాపాలకు క్షమాపణ అని తెలియజేయటం కోసం. కాని ఇశ్రాయేలీయులు దేవుడు జంతువుల రక్తం త్రాగుతూ, పశుబలులతో సంతోషిస్తూ ఉన్నాడు. మేం ఇలాగే పాపాలు చేస్తూ బలులు అర్పిస్తూ ఉంటాం, అనే ధోరణి. అది మార్చుకోలేనప్పుడు యెహోవా దేవుడు వారిని, వారి బలులని అసహ్యించుకున్నారు.

ప్రస్తుతమున్నట్లే అప్పట్లో కూడా వ్యాపార ధోరణి కలిగిన యాజకులు అనేకులున్నారు. వారు ఇశ్రాయేలీయులను పాపం చేయడానికి ప్రోత్సహిస్తూ,వారి వంతులు లేక భాగాలు అధికం చేసుకోవడం ప్రారంభించారు.

ఈ ధోరణి మారడానికి, ప్రభువిచ్చే క్షమాపణ, రక్షణ, నిరీక్షణ అర్థం చేసుకోవడానికి ఈ శ్రమల కాల ప్రార్థనలు, ధ్యానాలు.

***ALERTS :-***

- Judges (న్యాయాధిపతులు) 17:6, 21:25 - **ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజులేడు; ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను.**
  **ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతి వాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను.**




- **1 Kings (మొదటి రాజులు) 13:33** - ఈ సంగతియైన తరువాత యరొబాము తన దుర్మార్గమును విడిచిపెట్టక, సామాన్యజనులలో కొందరిని ఉన్నత స్థలములకు యాజకులుగా నియమించెను. **తనకిష్టులైన వారిని యాజకులుగా ప్రతిష్ఠించి వారిని ఉన్నత స్థలములకు యాజకులుగా నియమించెను.**
- **Jeremiah (యిర్మీయా) 8:6** - నేను చెవియొగ్గి వారి మాటలు వినియున్నాను, పనికిమాలిన మాటల వారాడుకొనుచున్నారు నేనేమి చేసితినని చెప్పితన చెడుతనమునుగూర్చి పశ్చాత్తాపపడువాడొకడును లేకపోయెను? **యుద్ధమునకు చొరబడు గుఱ్ఱమువలె ప్రతి వాడును తనకిష్టమైన మార్గమునకు తిరుగు చున్నాడు.**
- **Ezekiel (యెహెజ్కేలు) 20:7** - అప్పుడు నేను మీ దేవుడనైన యెహోవాను, **మీలో ప్రతివాడు తన కిష్టమైన హేయకృత్యములను విడిచిపెట్టవలెను,** ఐగుప్తీ యుల విగ్రహములను పూజించుటచేత మిమ్మును మీరు అపవిత్రపరచు కొనకుండవలెను అని నేను ఆజ్ఞాపించితిని.
- **Luke (లూకా సువార్త) 16:25** - **అందుకు అబ్రాహాము - కుమారుడా, నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి,** ఆలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము చేసికొనుము; ఇప్పుడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందు చున్నాడు, **నీవు యాతన పడుచున్నావు.**

***ముగింపు :***

**దేవుడు మనందరికీ ఇష్టం . మరి దేవునికి మనం ఇష్టమా, కష్టమా? దేవునికి ఎలా ఉంటే ఇష్టమో నేర్చుకొని అలా ఉండడం నేర్చుకోవాలి. ఎలా ఉంటే దేవునికి కష్టమో అది తెలుసుకొని మానివేయాలి. ఎఫ్రాయీము నా ముద్దు బిడ్డ అని ఆయన చేత మనం పిలిపించుకోవాలి.**

*యిర్మీయా 31:20* - ఎఫ్రాయిము నా కిష్టమైన కుమారుడా? నాకు ముద్దు బిడ్డా? నేనతనికి విరోధముగ మాటలాడునప్పుడెల్ల అతని జ్ఞాపకము నన్ను విడువకున్నది అతని గూర్చి నా కడుపులో చాలా వేదనగా నున్నది, తప్పక నేనతని కరుణింతును; ఇదే యెహోవా వాక్కు.

**దానియేలు వలె బహు ప్రియుడుగా బహు ఇష్టుడుగా నీవు మారవా ?**

**ఆయనకి ఇష్టమైన వారిని శిష్యులుగా చేసికొని పిలిచిన అపోస్తలుల వలె నీవు మారవా ?**

**ఆలాగున నీవు మారటానికి ఈ లెంట్ కాలమును వినియోగించుకొనవా ? ఆలాగున నీవు మారి క్రీస్తునందు నూతన సృష్టిగా ఉండగలందులకు పరిశుద్ధాత్మ దేవుడు సహాయము దయచేయును గాక !**

**ఆమెన్...ఆమెన్....ఆమెన్...**